నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 14 ఏప్రిల్ 2025 | పేజీలు 9

## తితిదే ప్రతిష్ట పూర్తిగా దిగజార్చి ఇప్పుడు తప్పుడు ప్రచారం

**ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆగ్రహం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్యాంప్ కార్యాలయంలో నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించి కరుణాకర్ రెడ్డి వాక్యలను తీవ్రంగా ఖండించారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తితిదే ప్రతిష్ఠను పూర్తిగా దిగజార్చి నేడు సస్పెండయిన హరినాథరెడ్డి అనే అధికారి కోసం తితిదే మాజీ చైర్మన్ కరుణాకర్రెడ్డి అస త్యాలు ప్రచారం చేస్తున్నారు. ఎక్కడో చనిపోయిన ఆవుల ఫొటోలు చూపిస్తూ ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. తితిదే గోశాలను 266 మందికి పైగా సిబ్బంది పర్యవేక్షిస్తూ జియో ట్యాగింగ్‌తో ఆవులను సంరక్షిస్తున్నారు. గతంలో కంటే మెరుగ్గా ఇప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయి. తప్పుడు కథనాలతో

మిగతా 2లో



## మండల్ కమిషన్ సిఫారస్సులను

# తక్షణమే అమలు చేయాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేత షణ్ముగం, హేమావతి**

**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మండల్ కమిషన్ సిఫార్సును బడుగుల సంక్షేమం కోసం తక్షణం అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతిలు కోరారు. ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు , బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీసీ జనుల పాలిట అభినవ అంబేద్కర్ బిందెశ్వర ప్రసాద్ (బిపి మండల్) 43వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఏఎస్ఎం మున్సిపల్ కాంప్లెక్స్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయమ బీసీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాలంకరణ జరిపి ఆ మహనీయుడికి నివాళులర్పించడం జరిగింది. దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఒక కుల ఆధిపత్యం ఒక కుల ప్రతినిత్యం అనేది కాకుండా సామాజిక న్యాయం పాటించి దేశ భవిష్యత్తు రాజకీయాలకు పునాదులు వేసిన మహనీయుడు మండల్ అని తెలిపారు. దేశంలో వెనుకబడిన తరగతులకు 5 గురు సభ్యులతో రెండవకమిషన్ ఏర్పాటు చేయగా బీపీ మండల్ ఆ కమిషన్కు చైర్మన్ హెూదాలో దేశవ్యాప్తంగా పర్యటన జరిపి అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వానికి లి1980 డిసెంబర్ 31 తేదీన 40 సిఫార్సులతో కూడిన రిపోర్టును అందజేయడం జరిగిందన్నారు. అయితే ఓబీసీలకు రిజర్వేషన్లు

మిగతా 2లో



## సబ్‌ట్రెజరీ భవన నిర్మాణం

# పూర్తయ్యేదెప్పుడో..?

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో ఉప ఖజానా కార్యాలయం నిర్మాణం పూర్తి చేసేది ఉందా లేదా? వివరాల్లోకి వెళితే మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో 2018 సంవత్సరంలో సుమారు రూ.75లక్షల నిర్మాణ వ్యయంతో ఉప ఖజానా కార్యాలయంనకు గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ అధ్యక్షతన అప్పటి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేత శంకుస్థాపన చేసారు. 2018 సంవత్సరం నుండి ఉప ఖజానా

మిగతా 2లో



## భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం

**ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్**



4లో

## తితిదే ప్రతిష్ట పూర్తిగా దిగజార్చి ఇప్పుడు తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్న పత్రిక ద్వారా కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందేందుకు మాజీ ముఖ్యమంత్రి చేస్తున్న కుట్రలో ఇదంతా ఓ భాగం' అన్నారు. తిరుమలలో అన్యమత ప్రచారానికి తెరలేపింది మీరు కాదా? కరుణాకర్రెడ్డి చైర్మన్ గా ఉన్నప్పుడు ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, శ్రీవారి డాలర్ల మాయంలాంటి అనేక సంఘటనలు జరిగాయి. కరోనా సమయంలో శ్రీవారి లడ్డూలను దారి మళ్లించారు. తిరుమల బస్సు టికెట్లపై అన్యమతానికి సంబంధించిన చిహ్నాల్ని ముద్రించేలా చేశారు. అసలు ఏడుకొండలు కాదని, అయిదు కొండలేనంటూ కుట్రలు చేశారు. కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదం పవిత్రతను మంటగలిపారు. ఇవన్నీ వాస్తవాలు కావా?' 'తాను నాస్తికుడినని కరుణాకర్రెడ్డి గతంలో స్వయంగా ప్రకటించుకున్నారు. చివరికి దేవుడిని కూడా వదలకుండా వైకాపా వారు నీచ రాజకీయాలు చేస్తున్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు గోశాలలో జరిగే కార్యక్రమాల్ని ప్రత్యేక్షంగా చూసే అవకాశం కల్పించాలని తితిదే ఇప్పటికే యోచిస్తోంది. భక్తులు వదంతులను నమ్మవద్దు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసేందుకే తిరుమల తిరుపతి దేవస్థానంపై భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైకాపా నేతలు గతంలో పింక్ డైమండ్పై కూడా ఇదే తరహాలో తప్పుడు ప్రచారం చేశారు. సహజంగా మరణించిన ఆవులకు పోస్ట్ మార్టం చేయరని, తితిదే పవిత్రతను కాపాడేందుకు ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రహీం , పెద్ద సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఎస్.వి.జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గత సంవత్సరం కంటే మరింత మెరుగైన ఫలితాలను సాధించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 355 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 300 మంది అంటే 84.50 శాతంతో ఉత్తీర్ణత సాధించి కళాశాలలో గత సంవత్సరం 77.49 శాతం కంటే ఘన మైన ఫలితాలను సాధించారు. మొదటి సంవత్సరం కళాశాల ఫలితాల్లో 531మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 309 మంది 58.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం 56 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ బై పిసి ఇంగ్లీష్ మీడియం



కె. వెంకట చరణ్ 977, యు.పవన్ కుమార్ 972 మార్కులు,సి ఈ సి ఇంగ్లీష్ మీడియం టి.జస్వంత్ 969, ఎమ్ఈసి ఇంగ్లీష్ మీడియం ఎస్.శ్యామ్ 964 మార్కులు, ఎంపీసీ గ్రూపులో వి.నంద కిశోర్ 951, బి.శ్రీను 945,మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎమ్ పిసి ఇంగ్లీష్ మీడియం కె. లక్ష్మీ చరణ్ 461, ఎస్. యోగేశ్వర 460, ఎమ్ఈసి ఇంగ్లీష్ మీడియం ఎన్. వరుణ్ సందేశ్ 478, జి.గౌతమ్ 473 మార్కులు, బై పి సి ఇంగ్లీష్ మీడియం ఎమ్. కార్తిక్, ఎస్.దుర్గా ప్రసాద్429 మార్కులు, ఎమ్ పి సి తెలుగు మీడియం పి.మహేష్ 456 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘన విజయానికి ప్రధాన కారణం యాజమాన్యం ప్రోత్సాహం, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ప్రణాళికాబద్ధమైన బోధన, క్రమశిక్షణతో కూడిన పాఠశాల నిర్వహణ,స్టడీ హావర్లు, చదువుపై విద్యార్థుల నిబద్ధత ఫలితాలపై స్పష్టంగా ప్రభావం చూపాయని. ఈ విజయం వ్యక్తిగతమైనదికాదని,ఇది సమిష్టి కృషి ఫలితమని, అబ్బాయిల కళాశాలలో ఘన ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, అధ్యాధిక మార్కుకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో కళాశాల విద్యా ప్రమాణాలను మరింతగా పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఎంజీఎం కాలేజ్ విద్యార్థిని

**- ఎంజీఎం కాలేజీ ఎండి గుడ్లూరు మయూర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోనే 467/ 470 అత్యుత్తమ మార్కులు సాధించి మొదటిగా నిలిచిన ఎంజీఎం కాలేజీ ఏ.భావన. నిలిచారు. తిరుపతి జిల్లాలోనే అత్యుత్తమ మార్కులు సాధించి మొదటగా నిలిచిన ఏ.భావనను ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పుష్ప గుచ్చంతో అభినందించారు. అనంతరం మయూర్ మాట్లాడుతూ




శ్రీకాళహస్తి ఎంజీఎం ఇన్ని ట్యూషన్స్ అధునాతన పద్ధతిలో విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినందుకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## మండల్ కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడం ఇష్టం లేని అప్పటి ఇందిరా గాంధీ తరువాత రాజీవ్ గాంధీ ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే నివేదికను పక్కనపెట్టాయి ఆ తరువాత వచ్చిన పి.పి సింగ్ ప్రభుత్వం మండల కమిషన్ సిఫార్సులను అమలు పరచడానికి వీలుగా 1990 ఆగస్టు 7 వ తేదీన పార్లమెంటులో ఒక ప్రకటన చేయడం జరిగింది తెలిపారు. అయితే అగ్రకుల పెత్తం దారును సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తీసుకొని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేసు వేయగా సుప్రీంకోర్టు 27% మాత్రం ఓబీసీలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని తీర్పునిస్తూ అది కూడా క్రిమిలేరుకు అనుకూలంగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి హేమావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 56 శాతం ఉన్న బీసీ వర్గాల పట్ల పచ్చపాత ధోరణి అవలంబిస్తూ ఇప్పటికి కూడా మండల కమిషన్ సిఫార్సులు అమలుపరచకుండా బీసీ వర్గాల పట్ల చూపుతున్న కారణంగా మండల కమిషన్ సిఫార్సులు మొత్తం అమలు పరచాలని బీసీ సంక్షేమ సంఘం తరఫున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పూసలరవి మాట్లాడుతూ బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా మహనీయుల ఆశయాలు సాధించడం మన బాధ్యతగా చిత్తశుద్ధితో నిబద్ధతతో లక్ష్యసాధన కోసం సమ సమాజ స్థాపన కోసం ప్రజాస్వామ్య పాలన కోసం బీపీ మండల్ పూర్తి నివేదిక అందులో 40 సిఫార్సులు పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రవీంద్ర రాజు, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి హరిబాబు, బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి కుసుమ, లావణ్య, బీసీ నాయకులు వసంత కుమార్ రిటైర్డ్ బిసి ఉద్యోగ సంఘం నాయకులు సివి ప్రతాప్, మీనా, రుద్రయ్య పాల్గొన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవీంద్ర రాజు బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శులుగా హరిబాబు రుద్రయ్య రాష్ట్ర మహిళా కార్యదర్శిగా శ్రీమతి కుసుమ లను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామకం జరిపిన సందర్భంలో నియామక పత్రాలను షణ్ముగం, హేమావతిలు అందజేయడం జరిగింది.



## సబ్ ట్రెజరీ భవన నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో..?




(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం నిర్మాణం జరుగుతుండగా 2019 సంవత్సరంలో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులను ఆపివేశారు.

కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు సంబంధించి వాకాడు ఉప ఖజానా కార్యాలయం ద్వారా ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులుకు బిల్లులు పనులు జరిగేవి, గడిచిన వైసీపీ ప్రభుత్వంలో ఉప ఖజానా కార్యాలయం నిర్మాణం పూర్తి కాక పిచ్చి మొక్కలతో నిండిపోయింది, బిల్డింగు చుట్టూ విష సర్పాలు చేరాయి. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పందించి ట్రెజరీకి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇచ్చి చదువుకు దూరం చేయొద్దు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** శ్రీవిద్య హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో సీఐ పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇచ్చి వారి చదువులకు దూరం చేయొద్దని తిరుపతి జిల్లా సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. స్థానిక వివింకే కళ్యాణ మండపంలో శ్రీవిద్య హైస్కూల్ కరస్పాండెంట్ నాగయ్య పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ రాధా ఆధ్వర్యంలో నాల్గవ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు,జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు,మాజీ ఎంపీపీ మస్తాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ ప్రస్తుతం మొబైల్ ఫోన్ల వాడకం పెరిగిపోయిందన్నారు. అయితే విద్యాభ్యాస దశలో పిల్లల చేతిలోకి మొబైల్ ఫోన్ ఇస్తే చదువుపై దృష్టి సారించే అవకాశాలు ఉండదన్నారు.ఒక్కసారి విద్యార్థులు మొబైల్ ఫోన్ల మాయలో పడితే భవిష్యత్తు కూడా అంధకారమయ్యే పరిస్థితి ఉంటుందన్నారు. దీన్ని గమనించి విద్యాభ్యాస దశలో పిల్లలు వారి చదువులపై నిమగ్నం అయ్యేటట్టు చూడాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.అలాగే పాఠశాల లోపలికి కూడా మొబైల్ ఫోన్లు తీసుకురావడానికి అనుమతి ఇవ్వద్దన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత చదివించేటట్టు చూడాలన్నారు. విద్యతో పాటు క్రీడ రంగంలోనూ విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తే వారు అన్ని స్థాయిలో సత్తా చాటగలరన్నారు.అయితే వీటి అన్నిటికి కూడా క్రమశిక్షణ ముఖ్యమన్నారు.కేవలం బట్టీపెట్టే చదువులు కాకుండా పాఠ్యాంశాల పట్ల పిల్లల్లో అవగాహన ఉండేటట్టు చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.తదనంతరం భరతనాట్యం డాన్స్,నాటకాలు వంటి వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ నేపథ్యంలో పిల్లలు ప్రదర్శించిన సీతారాముల భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం వివిధ పోటీల్లో విజేతులైన 300 మంది విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుధాకర్, పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చిన్నమ రెడ్డి మృతికి టీడీపీ నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్, మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి తండ్రి చిన్నమ రెడ్డి ఆదివారం మృతి చెందడంతో వెదురుకుప్పం మండలంలోని పలువురు టీడీపీ నాయకులు నివాళుల ర్పించారు. మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన చిన్నమ రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివరాం యాదవ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రవి, టిడిపి నాయకులు మోహన్ రెడ్డి, మనోహర్ నాయుడు, తులసిరామ్ యాదవ్, చిరంజీవి నాయుడు, రాజగోపాల్ పాల్గొన్నారు.



## మహా ప్రస్థానంకు రూ.1,01,116 విరాళం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పంచాయతీ పరిధిలోని స్వర్ణముఖి వద్ద మహా ప్రస్తానం కు ఇటీవల జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పులివర్తి నానిభూమి పూజ చేశారు.ఇందులో భాగంగా మహా ప్రస్తానంకు భూమి పూజ చేసిన తక్షణమే రూ.24 లక్షలు విరాళం ప్రకటించారు. దానిలో భాగంగా ఆదివారం చంద్రగిరి పట్టణానికి చెందిన వైఎస్ఎంఆర్ కల్యాణ మండపం యజమాని వై.మదన్ మోహన్ రెడ్డి మహాప్రస్థానంకు రూ.1,01,116లు చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నానికి వై.మధన్ మోహన్ రెడ్డి అందజేశారు.

## సీనియర్ పాత్రికేయులు చిరువెళ్ల మృతి

### పలువురు సంతాపం

**గూడూరు, మేజర్‌న్యూస్:** సీనియర్ పాత్రికేయులు చిరువెళ్ల కృష్ణమోహన్ మృతి చెందారు. ఆదివారం ఉదయం గూడూరు పట్టణంలో తమ ఇంట్లో మృతి చెందారు. గూడూరు పాత్రికేయ రంగానికి మార్గదర్శకులు, సీనియర్ జర్నలిస్ట్, గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా చిరువెళ్ల కృష్ణమోహన్ విశిష్ట స్థానం పొందారు. ఆయన మృతి పట్ల గూడూరు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మరణ వార్త తెలుసుకున్న ఎంఎల్సీ మేరుగ మురలీధర్, జర్నలిస్టులు భౌతిక ఖాయాన్ని సందర్శిం చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు. సాయంత్రం స్థానిక టవర్ క్లాక్ సెంటర్‌లో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ప్రింట్ మీడియా జర్నలిస్టులు కృష్ణమోహన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, కొవ్వొత్తు లు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా పట్ట ణంలోని పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన సేవలు సమాజంలో సమ స్యలు పరిష్కారానికి చేసిన కృషి కొనియాడా రు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవసేనమ్మ శివకుమార్ రెడ్డి దంపతులు కృష్ణమోహన్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మల్లవరపు మనోహర్ రెడ్డి, పి.బాలకృష్ణ, నాని, కిషోర్, శశి, నిరంజన్ పాల్గొన్నారు.





## రీ సర్వే పనులు వేగవంతం చేయండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రీ సర్వే పనులు వేగవంతం చేయాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. ఆయన శనివారం బండకింద పల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న రీ సర్వే పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు రాకుండా చేయాలని, భూములను సర్వే చేసి ఆన్ లైన్ లో తప్పులను సరిచేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా రొంపిచెర్ల మండలంలోని బండకింద పల్లి గ్రామపంచాయతీని ఎంపిక చేశారని తెలిపారు. గ్రామంలో ప్రతి సర్వే నెంబరు కొలతలు తీసి రైతు పేరుతో నమోదు చేయాలన్నారు. ఏవైనా భాగపరిష్కారాలు ఉంటే వాటిని కూడా వారి సమక్షంలో పరిష్కారం చేయాలన్నారు. రీ సర్వే లో ఎక్కడైనా తప్పులు జరిగితే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ముబారక్, సచివాలయ సర్వేలు హరీష్, మానస రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనిమల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్‌కి వినతి

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండల కేంద్రంలోని ఈరోజు చిత్తూరు డాక్టర్ లోకేష్ ను కలిసి వివిధ జంతు సంబంధిత సమస్యలపై చిత్తూరు అనిల్‌వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ మాలతి (అడ్వకేట్) ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ మంజునాథ రెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కమ్యూనిటీలో జంతు సంక్షేమాన్ని ప్రభావితం చేసే కీలకమైన అంశాలు. జంతువుల వాణిజ్య వినియోగం జంతువుల దోపిడీని నిరోధించడానికి పెర్ఫార్మింగ్ యాని మల్స్ చట్టం, వర్కింగ్ యానిమల్స్ చట్టం అమలు అవసరం. లైసెన్స్ లేని పెంపుడు జంతువుల పెంపకం పెంపుడు జంతువుల పెంపకందారులు లైసెన్స్‌లు లేకుండా కుక్కపిల్లలను అమ్మడం, జంతువుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి రాజీ పడటం గురించి హైలైట్ చేసాము. కలిసి పని చేద్దాం! జంతువుల దుర్వినియోగం లేదా లైసెన్స్ లేని పెంపకం కార్యకలాపాలకు సంబంధించిన ఏవైనా సందర్భాలను నివేదించమని పెంపుడు జంతువుల యజమానులు మరియు జంతు ప్రేమికులను మేము కోరుతున్నాము. కలిసి అన్ని జంతువులకు సురక్షితమైన, మరింత దయగల సమాజాన్ని నిర్ధారించ గలము. జంతు సంక్షేమం, మనం సానుకూల ప్రభావాన్ని ఎలా చూపగలం అనే దానిపై మీ ఆలోచనలను పంచుకోండి. జంతు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇద్దాం, బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల యాజమాన్యాన్ని ప్రోత్సహిద్దాం అని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ 10 జిల్లాల సమావేశం

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ఓబిసి ప్రజలంతా మా వాళ్ళు అంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించి మోసగించి గెలిచిన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 37% ఉన్న ఓబీసీ రిజర్వేషన్‌ను 27%కి తగ్గించడం ఎంతవరకు న్యాయమని కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు సొంటి నాగరాజు మండిపడ్డారు, ఆదివారం తిరుపతి లోని రాళ్ళపల్లి రెస్ట్ హస్ నందు కాంగ్రెస్ పార్టీ ఓబిసి డిపార్ట్మెంట్ 10 జిల్లాల సమావేశంను నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసును గెలిచి సీఎం రేవంత్ రెడ్డి ఓబిసి రిజర్వేషన్‌ను 42%కు చేయడం ఎంతో శుభపరిణామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గత వైయస్సార్సీపి ప్రభుత్వం అమల్లో ఉన్న ఓబిసి రిజర్వేషన్ ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఓబీసీ రిజర్వేషన్ పెంచకుండా తగించడం చాలా దురదృష్టకరమని ఓబీసీ రిజర్వేషన్ పెంచుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి తొందర్లో కాంగ్రెస్ పార్టీ ఓబిసి డిపార్ట్మెంట్ ఛలో విజయవాడ అనే కార్యక్రమాన్ని నిర్వహి స్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా డిసిసి బాల గురుబాబు, చిత్తూర్ జిల్లా డిసిసి పోటుగారి భాస్కర్, మురళి ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ కర్ణాటక ఇంచార్జ్ , తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ కలిందర్, తిరుపతి జిల్లా ఓబిసి చైర్మన్ భాస్కర్ యాదవ్ ,శివశంకర్ ఎక్స్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, నెల్లూరు జిల్లా ఓబిసి చైర్మన్ నరేష్ , చిత్తూర్ జిల్లా ఓబిసి చైర్మన్ దొరస్వామి, సత్యసాయి జిల్లా ఓబిసి చైర్మన్ భరణి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## పూర్విత ప్రతిభకు అభినందనలు

### ఇంటర్మీడియట్ ఫలితాలలో 431/440

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముద్ధి కుప్పం రూప రామమూర్తి దంపతుల కుమార్తె ముద్ధికుప్పం పూర్విత ఇంటర్మీడియట్ బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో అద్భుత ప్రతిభను కనపరచడంతో సర్వత్రా అభినందనలు అందుకుంటున్నారు. పూర్విత చురుకైన విద్యార్థిని కావడంతో తిరుపతిలోని ఇంటర్మీడియట్ చైతన్య డాక్టర్స్ అకాడమీ బైపీసీలో చేర్పించారు. శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పూర్వితకు 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించి తల్లిదండ్రులకు తగిన గౌరవాన్ని అందిం చింది. ఈక్రమంలో పూర్వితకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో పాటుస్థానికుల నుండి ప్రత్యేక అభినందనలు లభించాయి. ఈసందర్భంగా భవిష్యత్తులో ఏమికావాలని కోరుకుంటున్నట్లు పూర్వితను ప్రశ్నించగా కార్డియాలజీ డాక్టర్ కావాలనుకుంటున్నట్లు ఆత్మస్థైర్యంతో వెల్లడించింది. ఆమెఆయం నెరవేరాలని ఆశీర్వదిస్తాం.



## జనసేన జెండా ఆవిష్కరణ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో ఆదివారం జనసేన సీనియర్ నాయకుడు ఆవుల శాంతమూర్తి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరికి తుంబకుప్పం గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. జెండా ఆవిష్కరించిన అనంతరం వీరు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా జనసేన జెండాలు ఎగరాలని తెలిపారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.అనంతరం వంకరవారిపల్లి, ఈచనేరిపల్లి, తుంబ గ్రామపంచాయతీలలో జనసేన సీనియర్ నాయకుడు రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ బుస్సా రాజేంద్ర ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బుస్సా రాజేంద్ర విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కోడి చంద్రయ్య, ఉపాధ్యక్షులు బాలు. యువత అధ్యక్షులు కిషోర్ శివరాజ, ఐదు మండలాల జనసేన అధ్యక్షులు తులసి ప్రసాద్,పూల చందు, పుష్ప, రామ్మూర్తి, మనోహర్, రాజశేఖర్, కుమార్, పురుషోత్తం, హిందుబాబు పాల్గొన్నారు.



# భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వైకాపా నాయకుడు కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని టిటిడిపై తప్పుడు ప్రచారం చేస్తున్న మత విద్వేషాలు రెచ్చగొడుతున్న కరుణాకర్ రెడ్డి పై పోలీసులు చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తితిదే గోశాలలో 100 పశువులు మృతి చెందాయని కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే క్రమంలో వైకాపా నాయకులు దిగజారుడుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గత వైసిపి పాలన కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం గోశాలను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తోందని, శుభ్రత, పశువుల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. వృద్ధాప్యం, ఇతర వ్యాధులతో పశువులు మరణించడం సాధారణంగా జరిగే విషయమేనని కేవలం తితిదే ప్రతిష్టను దెబ్బతీయాలనే దురాలోచనతో వంద పశువులు మృతి చెందాయని తప్పుడు ప్రచారం చేయడం దారుణం అన్నారు.



నాస్తికుడైన కరుణాకర్ రెడ్డి గతంలో ఆ వెంకటేశ్వర స్వామి వారినే అనరాని మాటలు అన్నారని, చైర్మన్ గా ఉన్న సమయంలో అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారనే విషయం అందరికీ తెలిసిందే అన్నారు. గోశాలలోని 2,668 పశువులకు జియో టాకింగ్ తో ప్రర్యవేక్షిస్తుంటే, జియో టాకింగ్ తీసివేసినట్లు తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం ఒక ఉద్యోగికి మద్దతుగా తప్పుడు ప్రచారాలు చేయడం వైసిపికి తగదన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం గోశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వైసీపీ నాయకులు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, లేని పక్షంలో తగిన శాస్తి జరుగుతుందన్నారు.



# రేణిగుంటకు చేరుకున్న డిప్యూటీ సీఎం సతీమణి అన్నా లెజినోవా

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నాలెజినోవా. తిరుమల శ్రీవారి దర్శనార్థం ఆదివారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నరు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరారు. సింగపూర్లో జరిగిన అగ్ని ప్రమాదంలో కుమారుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడడంతో తిరుమలలో శ్రీవారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు.

కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలోని గోమరణాలపై అసత్య ప్రచారం అపచారమని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోట్లాదిమంది ప్రజలతోపాటు భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వందలాదిగా గోవులు చనిపోయాయని తగిన పర్యవేక్షణ లేదని చేసిన టిటిడి పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో శ్రీవారి విషయంలోనూ కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, రాష్ట్రంలో అలజడి సృష్టించి ప్రశాంతతకు భంగం కలిగించడానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారా అని ఆయన నిలదీశారు. ఇలాంటి వ్యాఖ్యలతో టీటీడీ ప్రతిష్టకు ఏమాత్రం భంగం వాటిల్లదని ఆరోపణలు చేసిన వారు మాత్రం అప్రతిష్ట పాలుకావడం ఖాయమని జోస్యం పలికారు. ఇకనైనా ఇలాంటివి మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.



# అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భారతదేశ ముద్దు బిడ్డ భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు మాల వేయటం జరుగుతుందని తెలిపారు. ఆ తర్వాత శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ



సభ్యులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. లిమాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలులి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరం. అన్నదాన కార్యక్రమాలు. నిరుద్యోగ యువతకి జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి శ్రీకాళహస్తి నియోజకవర్గం యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.






# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం స్వామి వారి విరామ సమయంలో సినీ నటి మీనాక్షి చౌదరి, చిత్ర సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వరరావు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటశ్వర ప్రసాద్, టిటిడి మాజీ ఈవో ఎల్ వి సుబ్రహ్మణ్యం ,హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేందర్ రాయి, తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజాయ్ పాల్, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ లు వేర్వేరుగా స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# రామగిరి అంకాలమ్మ ఆలయంలో వైభవంగా పౌర్ణమి పూజలు

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:** పిచ్చాటూరు మండలం రామగిరి లో వెలసియున్న శ్రీ అంకాలపరమేశ్వరి ఆలయంలో శనివారం రాత్రి పౌర్ణమి పూజలు అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం 7 గంటలకు ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఊంజల్ మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తిని ఊంజల్ పై ఆధీష్టించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల వరకు భక్తు లు అమ్మవారి భజన పాటలతో నాట్యం చేస్తూ తన్మయత్వం చెందారఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మా ట్లాడుతూ ప్రతి పౌర్ణమి, అమావాస్య రోజుల్లో సాయంత్రం నుండి అర్ధ రాత్రి వరకు ఆలయంలో విశేష పూజలు, ఊంజల్ సేవ జరుగుతుందన్నారు.



# నేడు పిజిఆర్ఎస్ రద్దు

### - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్ర భుత్వ సెలవు దినం కావడంతో ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసిన ట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రభుత్వ సెలవు దినం కావడంతో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు,ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నకారా జయంతి

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం పలమనేరు శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్ల పితామహుడు డి ఎస్ నకా రా111వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నార్త్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు పెన్షనర్ల పితామహుడు నకరా జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు స్థానిక శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి గౌస్, ఉపాధ్యక్షులు గురు స్వామి నాయుడు, మోహన్, నాగభూషణం, ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... డీఎస్ నకర అందించిన సహకారంతోనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులతో విశ్రాంత జీవితంలో పెన్షన్ పొందుతూ సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. ఇందులో నకర అందించిన సేవలు కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఆయనకు అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వైవి చంద్ర చూడ్ శ్రీము తులు చిన్నపరెడ్డి, హారూన్ ఇస్లాం, తులజాపూకర్, డి ఎ దేశాయి ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించిన ఫలితంగా ఈనాడు కోట్లాదిమంది పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు సంతోషంగా జీవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్ బాషా, చంద్రశేఖరయ్య,చక్రపాణి శెట్టి, రామానాయుడు, అంజప్ప, చంగలయ్య, మస్తాన్, పురుషోత్తం, జిక్రియ, సాంబయ్య,సుబ్రహ్మణ్యం, సోమశేఖర్, వినాయకం, తదితరులు పాల్గొన్నారు.



# భగవద్గీత మానవునికి ఒక సాధనం : శ్రీ విద్యా స్వరూప నందగిరి స్వామి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ శుఖ బ్రహ్మాశ్రమంలో 75 వ ఆశ్రమ వార్షికోత్సవం 27 ఆరాధన మహోత్సవంలో భాగంగా ఆదివారం మూడవ రోజు, విద్యా స్వరూపా నందగిరి స్వాములు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ స్వస్వరూపానంద గిరి స్వాములు మాట్లాడుతూ భగవద్గీత మానవ జీవిత నైతిక విలువలను గూర్చి జీవన విధానాన్ని నిత్యజీవితంలో సుఖశాంతులతో బ్రతకాలో సంఘ జీవితంలో మానవ జీవిత మనుగడకు కావలసిన అనేక విషయాలను స్పృశిస్తూ మానవ జీవితానికి దిక్సూచిగా పనిచేసే ఒక అమోఘ గ్రంథముగా లోకములో ప్రసిద్ధిగాంచింది. అట్టి భగవద్గీతను ఆశ్రయించి మానవుడు నిత్య జీవితంలో సుఖశాంతులతో బ్రతకటానికి ఒక సాధనంగా ఉపయోగ పడుతుంది. స్వార్థము, మమకారము, అహంకారములతో కూడిన ధృతరాష్ట్రుడి జీవితం ఎంత దయనీయంగా మారిందో నిస్వార్థత త్యాగము ప్రేమానురాగాలు కలిగిన అర్జునుని గొప్ప గుణంతో ఎంత ఔన్నత్యాన్ని పొందారో గీత ద్వారా మనకు తెలుస్తుంది. అందువలన ధృతరాష్ట్రుని లాగా అర్జున్ని లాగా త్యాగిగా బ్రతకమని గీత మన సమాజానికి సందేశాన్ని అందిస్తుంది. ప్రపంచంలో మానవులందరూ సుఖాన్నే కోరుకుంటారు. ఆ సుఖము ఒక దుఃఖము లేకుండా రాదని కష్టపడేవాడే సుఖాన్ని పొందే దానికి అర్హుడని గీత మనకు చెబుతుంది మానవ జీవితంలో గురు శరణాగతిని పొందిన వాడే ఆత్మజ్ఞానానికి యోగ్యుడు కాగలడని అట్టివాడే సమాజానికి శాంతిని సుఖాన్ని అందించగలరని బోధిస్తుంది. ఈ కార్యక్రమంలో విష్ణు సేవానంద స్వాముల వారు, శ్రీ శ్రే యా నంద సరస్వతి మాతాజీ, గురు చరణానంత మాతాజీ, కర్రీ బసవ రాజేంద్ర మహాస్వామి వారు, శ్రీహరి తీర్థ స్వామి, స్వ ప్రకాశానంద సరస్వతి స్వాములవారు తదితరులు పాల్గొన్నారు. శ్రీ సుఖ బ్రహ్మోత్సవములు వార్షికోత్సవాలు భాగంలో యోగ శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి 45 మందికి ఆదివారం శ్రీ సుఖ బ్రహ్మ పీఠాధిపతి విద్యా స్వరూపానంద గిరి స్వాములు చేతులు వారి మీదుగా యోగా సర్టిఫికెట్లు అందజేశారు. యోగ మాస్టర్ మార్కండేయులు ఆధ్వర్యంలో యోగా సర్టిఫికెట్లను అందించారు.





# తిరుచ్చి వాహనంపై ఊరేగిన కోదండ రామస్వామి



**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బౌండు వీధిలో వెలసిన శ్రీ హనుమంతు లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేకం అంగరంగ వైభవంగా వేద పండితులు నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తులు తిరుచి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులుకర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి శ్రీదేవి ముత్తు మునిస్వామి రెడ్డి ప్రభావతి రెడ్డి, దేవేందర్ రెడ్డి లలిత, లోకనాథం శోభ శ్రీధర్, కృష్ణవేణిమ్మ ఎప్పుడు పెట్టాను సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి నుండి జనసేనలో చేరిన కూర్మాయిపల్లి కార్యకర్తలు

**బంగారుపాళ్యం, మేజర్న్యూస్:** మండలంలోని తుంబకుప్పం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణకు విచ్చేసిన జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే ఎ. శ్రీనివాసులు సంక్షేమంలో మండలంలోని కూర్మాయిపల్లి పంచాయతీకి చెందిన జి.హరినాథ్ రెడ్డి, వాసుదేవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మొగిలిరెడ్డి, మేకల సుధాకర్ రెడ్డిలు వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరారు. వారికి జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కోడి. చంద్రయ్య, ఉపాధ్యక్షుడు బాలు, యువత అధ్యక్షుడు కిషోర్, శాంతమూర్తి, నెహ్రూ, పూల ప్రభాకర్, పూల చందు, పవన్, శివ జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# వీరభద్రుని సేవలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సంతపేటలో ఆదివారం జరిగిన శ్రీ వీరభద్ర స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం అధ్యక్షులు సీ ఆర్ రాజన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పును సవాలు చేసిన న్యాయవాది



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 201 ప్రకారం భారత రాష్ట్రపతికి బిల్లులపై నిర్ణయం తీసుకు నేందుకుగాను మూడు నెలలు గడువును నిర్దేశిస్తూ భారత సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యొక్క రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తిరుపతి జిల్లా కె.వి.బి. పురం మండలం కలత్తూరు గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి కోర్టు న్యాయవాది, కె.విజయ్ కిరణ్ కిరణ్ కుమార్ భారత రాష్ట్రపతికి పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్రాలు అసెంబ్లీలు ఆమోదించే బిల్లులను ఆమోదించే విషయంలో గవర్నరు నిర్ణయం తీసుకోవాలి. అవసరమైతే గవర్నరు ఆ బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపవచ్చు. ఆబిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతికి అధికారాలు ఉంటాయి. ఇందుకు గాను నిర్దిష్ట కాల పరిమితి ఏదీ భారత రాజ్యాంగంలో లేదు. కానీ ఇప్పుడు సుప్రీం కోర్టు సదరు బిల్లులు విషయంలో నిర్ణయం తీసుకు నేందుకు గాను రాష్ట్రపతికి మూడు నెలలు గడువును నిర్దేశిస్తూ తీర్పు చెప్పారు. ఈ విధంగా సుప్రీం కోర్టు భారత రాష్ట్రపతికి కాల పరిమితి విధించడం యొక్క రాజ్యాంగ బద్ధతను ప్రశ్నిస్తూపై పిటిషన్ దాఖలు చేయడం జరిగింది అని తెలిపారు.

# గోశాలపై దుష్ప్రచారాలు చేయడం తగదు: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

## కరుణాకర్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు...

**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న గోశాలపై టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దుష్ప్రచారం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ హితవు పలికారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సుగుణమ్మ మీడియాతో మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గోశాలలోని గోవులకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించడం జరిగిందన్నారు. అలాంటి గోశాలపై గతంలో టీటీడీ చైర్మన్ గా కరుణాకర్ రెడ్డి దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సకల దేవతలకు నిలయం గోమాత అని, ప్రతి హిందూ ఇళ్లల్లో గోమాతకు పూజ చేస్తుంటామని, ఆ గోవులపై లేనిపోని ఆరోపణలు భక్తుల మనోభావాలను దెబ్బతీయటమేనని పేర్కొన్నారు. ఒక నాస్తికుడుగా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి గోమాత గురించి ఏమి తెలుసు నని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రజలు మీకు 11 సీట్లకే పరిమితం చేసిన వైసిపి నాయకులకు బుద్ధి రాలేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్గా పనిచేసిన వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మ రెడ్డిలు టీటీడీ ప్రాశస్త్యాన్ని తగ్గించేందుకు ఎన్ని కుట్రలు చేసినా శ్రీవారి ముందు మీ ఆటలు కొనసాగలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చీప్ పాలిటిక్స్ కు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని భూమన కరుణాకర్ రెడ్డి అండ్ కో కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి రాష్ట్ర నేతలు సూరా సుధాకర్ రెడ్డి, దంపురి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్పీ శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, టిడిపి తిరుపతి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ పాల్గొన్నారు.



# గంగమ్మను దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే



**చౌడేపల్లి మేజర్న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ను హిందూపురం ఎంపీ పార్థసారథి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాదు లు ఆదివారం దర్శించుకున్నారు. ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద ఆశీర్వాదం పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.

**గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం:**



శక్తిక్షేత్ర మైన బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువజామన నుంచి అమ్మవారి ఆలయం వద్దకు భక్తులు పోటెత్తారు. ఇటీవల ఇంటర్ పరీక్షలు ఫలితాలు వెలువడటంతో మొక్కులు చెల్లించుకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అలాగే కర్ణాటక తమిళనాడు నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అధికారులు అర్చకులు అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ఉప కమిషనర్ ఏకాంబరం ఈకార్యక్రమంలో అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## వాహన దారులకోసం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**నగరి, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా నగరి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నగరి పట్టణం లో ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం మరియు సెల్ ఫోన్ డ్రైవింగ్ ఎక్కువగా ఉన్న దృష్ట్యా వాహన దారులకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా నగరి పట్టణం లో అన్ని రోడ్ లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. కీళపట్టు మరియు తెరని క్రాస్ వద్ద బారికేడు లను అమర్చటం జరింగింది. త్వరలో మరిన్ని చర్యలు తీసుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరడమైనది.



## పవన్‌కళ్యాణ్ కుమారుడు కోలు కోవాలని ఆంజనేయ స్వామికి పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడైనశంకర్ మార్క్ పవనోచ్ సింగపూర్ చిన్న సంఘటన జరిగింది. అతని ఆరోగ్యం బాగుండాలని సన్నిధి వీధిలోని శ్రీ ఆంజనేయ గుడి ముందర టెంకాయలు కొట్టి అతని ఆరోగ్యం పట్ల ఆ భగవంతున్ని ఎల్లవేళలా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాళహస్తి నియోజకవర్గం మైనంపాటి చలపతి. మల్లికార్జున్ రాయల్ షోలింగర్ ప్రసాద్ శివ లింగర్ ప్రకాష్ వేలాయుధం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** యువ సమాజ్ నిర్మాణ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ ఆవిర్భావం 6 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఏడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పేడు సంత మైదానంలో రుయా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ల సిబ్బంది పర్యవేక్షణలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి సంస్థ ప్రతినిధులు ఫౌండర్ డాక్టర్ గానుగ పెంట రమేష్, సంస్థ రాష్ట్ర అధ్యక్షులైన తాళిక్కాల్ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రూయా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్స్ రాహుల్, భరద్వాజ్, కౌన్సిలర్ వాహిని, సిబ్బంది సంస్థ సభ్యులు వేణు, దినేష్, వాణి, కర్ణ, గురు, సాయి, నవీన్, హర్షా, సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం దళిత నాయకులు. దళిత ఉద్యోగులు తెలుగుదేశం. బిజెపి. వైయస్సార్ పార్టీ. జనసేన పార్టీ. సిపిఐ. సిపిఎంలు సన్నద్ధం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని వైభవంగా నిర్వహించాలని అధికారి పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చింది. ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రతి డిపార్ట్మెంట్‌లో అంబేద్కర్ జయంతి నిర్వహించాలని సర్కులర్ ఇవ్వడం జరిగింది. సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలొ ముందుగానే అంబేద్కర్ భవనాలు. విగ్రహాలు రంగులు వేసే కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు. దళిత సంఘాలు ఉద్యోగులు నిమగ్నమై ఉన్నారు.

## పైప్ లైన్ లీకేజీ అరికట్టండి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కత్తెరపల్లి పంచాయతీలో ఉత్తర వీధిలో నీటి పైప్లైన్ లీకేజీ సమస్య ఉంది. నీటి పైప్లైన్ బాగు చేస్తామని గుంతలు తవ్వి వదిలేశారు. నెలలు గడుస్తున్న ఈ సమస్య అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యుత్ మోటర్ వేసినప్పుడు పైప్ లైన్‌లో నీరు కలుషితమైన నీటిని ఆ వీధిలో వినియోగించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైప్లైన్ లీకేజీని అరికట్టి స్వచ్ఛమైన నీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాతకు ముందస్తు జయంతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంపీడీవో సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు ఆదివారం సాయంత్రం పూలమాలవేసి దీపారాధన చేసి ఘనంగాజయంతి ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాట్లాడుతూ ఒకానొక సమయంలో అంటరానితనం పేరుకుపోయి కూర్చుంటే తప్పు నిలుచుంటే తప్పు చదువుకుంటే తప్పు గుడిలోకి వెళితే తప్పు నీళ్లు తాగితే తప్పు అలాంటి సమయంలో అంటరానితనం నిర్మూలించడానికి ఒక విప్లవకారుడు పుట్టుకొచ్చాడు అప్పటివరకు మూగబోయిన అట్టడుగు వర్గాల ప్రజలు గొంతుకయ్యాడు ఆయనే మన బిఆర్ అంబేద్కర్ అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దళితొద్ధారకుడు ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అని మన రాజ్యాంగాన్ని రచించిన దేవుడు అంబేద్కర్ అని మన దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు మన అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జగదీష్ ప్రధాన కార్యదర్శి నాగరాజ శివ ఉమా శంకర్ వెంకట్ రెడ్డి పట్టణ మాజీ అధ్యక్షులు బాబు మల్లికా రాణి తదితరులు పాల్గొన్నారు.

## చర్మ, సుఖ వ్యాధులపై ప్రాంతీయ వైద్య విజ్ఞాన సదస్సు

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల ఆవరణలో చర్మవ్యాధులు మరియు సుఖ వ్యాధులుపై నిరంతర వైద్య విద్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు. ఇందులో రాయలసీమ పరిధిలోని 10 వైద్య కళాశాలలకు చెందిన 100-125 మంది చర్మవ్యాధి విభాగ పీజీ వైద్య విద్యార్థులు, అధ్యాపకులు హాజరైనారు. చర్మ శాస్త్రంలో ఇటీవలి పురోగతులు సోరియాసిస్, తామర, మొటిమలు వంటి చర్మ పరిస్థితులకు కొత్త చికిత్సల అభివృద్ధితో సహా వివిధ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించాయి. లైంగికంగా సంక్రమించే వ్యాధుల రంగంలో, రోగనిర్ధారణ పద్ధతులు, చికిత్స ఎంపికలు, నివారణ వ్యూహాలలో



పురోగతి సాధించబడింది. ఉదాహరణకు, సెక్సువల్ ట్రాన్స్మిషన్ డిసీస్ పరీక్ష యొక్క ఖచ్చితత్వం, యాక్సెసిబిలిటీలో మెరుగుదలలు ఉన్నాయి, అలాగే మరియు హెర్పెస్ వంటి పరిస్థితుల కోసం కొత్త యాంటీవైరల్ ఔషధాల అభివృద్ధి కూడా జరిగింది. అదనంగా, సురక్షితమైన లైంగిక అభ్యాసాలను ప్రోత్సహించడానికి, వ్యాప్తిని తగ్గించడానికి, పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి, ఈ నిరంతర వైద్య విద్య కార్యక్రమం ఎంతైనా అవసరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నేషనల్ మెడికల్ కమిషన్ న్యూఢిల్లీ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైద్య విద్య, అవగాహన ప్రచారాలపై ఎక్కువ ప్రాధాన్యత ఉంది. రుయా అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో డాక్టరు వై యస్ ఆర్ యూనివర్సిటీ, ఏ పీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు గా డాక్టర్ తిరుపతి రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో చర్మ వ్యాధుల నూతన చికిత్స విధానాలను విద్యార్థులకు బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. డీవీఎల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ సుమలత, డాక్టర్ భాను ప్రకాష్ తదితరులు బోధించారు, చర్మ వ్యాధి విభాగ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉష, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత వ్యక్తి అరెస్ట్

**- గంజాయి నిర్మూలకు ప్రత్యేక చర్యలు : ఎస్సై విక్రమ్**

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూలనకి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ప్రధానంగా ఒరిస్సా, చుట్టూ పక్కల ప్రదేశాల నుండి గంజాయి తీసుకొని వచ్చి సప్లై చేసే వారిని అమ్మే వారిని గుర్తించడం జరిగింది. ఇప్పటికే ఓజీ కుప్పంకి చెందిన ప్రధానంగా గంజాయి సప్లై చేసే హరి కృష్ణ, దొరై, ముత్యాల కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపినట్లు తెలిపారు. అదే విధంగా గంజాయి రవాణా, వ్యాపారం చేస్తూ, సుమారు 6 నెలల పాటు తప్పించుకొని తిరుగుతున్న ఓజీ కుప్పంకి చెందిన సుబ్రహ్మణ్యం కొడుకు షణ్ముగంను అరెస్ట్ చేసి, విచారించి చర్యలు చేపట్టామన్నారు. నిందితుడిని రిమాండ్‌కు పంపారు. పట్టణం, రూరల్



పరిధిలో ప్రజలు గంజాయి తాగడం, అమ్మడం, రవాణా చేసే వారి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి నిర్మూలనకి పోలీస్‌లకు సహకరించాలని, తన సెల్ నెంబర్‌కు వివరాలు ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల జాగ్రత్త వహించండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు బంధువులు జాగ్రత్తలు వహించాలని పెనుమూరు ఎస్సై రామచంద్రయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు పిల్లలకు ఆటవిడుపుగా మారాయి. గ్రామాల్లో చాలావరకు యువత, పిల్లలు బావులు, చెరువుల్లో ఈతకు వెళ్తుంటారు. కొత్త గా ఈత నేర్చుకోవాలన్నా.. ఎండ వేడి నుంచి ఉప శమనం పొందేందుకు చెరువుల్లో ఈత కొట్టాలన్న ఉత్సాహం ఉన్న పిల్లలుఎలాంటిజాగ్రత్తలుతీసుకోకుండా నీటిలోకి దిగితే ప్రమాదాల బారిన పడే ప్రమా దం ఉన్నది. పట్టణాలు, నగరాల్లో ఉండే పిల్లలు తమ బంధువుల వద్దకు, స్వగ్రామాలకు వస్తుంటారు. వీరికి చెరువులు, నీళ్ల లోతు, ఈత కొట్టడంపై పెద్దగా అవగాహన ఉండదు. ఇలాంటి వారే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతుంటారు. గతంలో జిల్లాలోని పలు గ్రామాల్లో వేసవి సెలవుల్లో చెరువులు, కుంటల్లోకి ఈతకు వెళ్లి చనిపోయిన సంఘటనలున్నాయి.



**తీసుకోవలసిన జాగ్రత్తలు:** వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. చికెన్ పాక్స్, గవద బిళ్లలు వంటివి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలుసుకోవాలి. బావులు, చెరువులు, వాగు ల్లో ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

## సీనియర్ ఇంటర్ బైపీసీలో హర్షిత టాపర్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్ బైపీసీలో విద్యార్థి హర్షిత టాపర్గా నిలిచారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బాలికల గురుకుల పాఠశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో నివాసం ఉంటున్న చిరంజీవి కుమార్తె హర్షిత సీనియర్ ఇంటర్ బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 976 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.





## కారును ఢీకొన్న లారీ.. మహిళా ఉపాధ్యాయురాలు దుర్మరణం

**- మృతురాలి భర్త , కుమార్తె పరిస్థితి విషమం**



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సుగాలి మిట్టలో లారీ ఢీకొని టీచర్ మృతి చెందింది సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథను మేరకు కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లికి చెందిన వై.వెంకటరమణ(45) అతని భార్య శారద(40)లు ములకలచెరువులోని ఓ ప్రభుత్వ స్కూల్లో ఇద్దరూ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఆదివారం కుమార్తె కీర్తి(17)తో కలసి కారులో పుంగనూరు వైపు వెళుతుండగా సుగాలిమిట్టలో ఐసర్ లారీ ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు వారిని మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించగా శారద మృతి చెందింది. టీచర్ వెంకటరమణ, అతని కుమార్తె పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు బెంగళూరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సన్షైన్ స్టార్ అవార్డ్‌కి ఎంపికైన శ్రావంతి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఇంటర్ బోర్డ్ శనివారం విడుదల చేసిన ప్రథమ ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో రొంపిచర్లకు చెందిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ విద్యార్థి బి.ఆర్ . శ్రావంతి సన్షైన్ స్టార్ అవార్డ్‌కు ఎంపికైనట్లు జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మద్ది పట్ల వెంకట్రమణ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ పాఠశాలలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి 935 మార్కులు సాధించి అవార్డుకు ఎంపికైందని .ఈ విజయాన్ని గుర్తించి, వారి ప్రతిభకు గుర్తింపుగా ఏప్రిల్ 15వ తేదీ, మధ్యాహ్నం రెండు గంటలకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సన్షైన్ స్టార్ అవార్డు అందుకోనున్నారని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో కార్వేటి నగరం మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం మండల పార్టీ



అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ సభ్యత్వం తీసుకున్న వారికి ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యంత్రాంగమంతా చురుగ్గా నిర్వహించారు. మండల పరిధిలో గతంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి పార్టీ యంత్రాంగం ఐడి కార్డులను పంపింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్‌ల వారీగా విభజించి ఆయా పరిధిలోని నేతలకు అందజేశారు. ఐడీ కార్డులను అందుకున్న నేతలు వారి వారి పరిధిలో సభ్యత్వం తీసుకున్న వారిని కలిసి కార్డులను అందజేస్తున్నారు. ఐడి కార్డుల పంపిణీ పర్యవేక్షణ: నియోజకవర్గంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసుదేవ రెడ్డి, గోవింద స్వామి మురళి, రుక్కు బాబు, సోమశేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్వాయిపాడులో మెరిసిన విద్యా కుసుమం
## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన దారా తులసి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** తండ్రి లేకపోయిన తండ్రి తనపై పెట్టుకున్న కలలను ఆ చిన్నారి నెరవేర్చుతూ వస్తుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని తల్వాయిపాడు దళిత వాడకు చెందిన దార సుబ్బమ్మ కుమార్తె దారా తులసి ఇంటర్ ఫలితాలలో తన సత్తా చాటింది.నిన్నటి రోజు విడుదల ఐన ఇంటర్ ఫలితాలలో దార తులసి 1000 మార్కులకు గాను 952 మార్కులు సాధించింది.విద్యా రంగంలో ఉన్నత మైన స్థానాలకు ఎదగాలని ముందు ముందు ఉన్నత మైన చదువులు చదివి సమాజమం లో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మఠం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఆదివారం ఉదయం 05:44 సమయంలో కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై ఓ గుర్తు తెలియని వ్యక్తిని ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కుప్పం పి.ఇ.ఎస్ ఆసుపత్రికి తరలించగా,అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.మరణించిన వ్యక్తిని వయసు సుమారు 60-70 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని అంచనా అతని వివరాలు తెలియని కారణంగా,ఆయన గురించి ఎవరైనా సమాచారం కలిగి ఉంటే దయచేసి రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు.ఈ ఘటనపై రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో అదుపు తప్పి బోల్తా మహిళ మృతి



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని పదో మైలు మలుపు షుగర్ ఫ్యాక్టరీ మలుపు వద్ద కే వి పురం మండలానికి చెందిన తిమ్మసముద్రం నుండి ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్త కుమారుడు బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని తలారబెట్టి పంచాయతీలో జరుగుతున్నటువంటి సంత కార్యక్రమానికి కూరగాయలు అమ్ము కొనుటకు ఆటోలో బయలుదేరి వస్తుండగా పదో మైలు షుగర్ ఫ్యాక్టరీ మలుపు వద్ద ఆటో అదిపతప్పి బోల్తాపడి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడడంతో మునెమ్మ 48 అక్కడక్కడ మరణించగా భర్త పూల రెడ్డికుమారుడు శ్రీనివాసులుకు స్వల్ప గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న బుచ్చినాయుడు కండ్రిగ సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన శ్రీకాళహస్తి వేరియా హాస్పిటల్కు తరలించడం జరిగినది. క్షతగాత్రులను కూడా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించి కేసు నమోదు చేసి నట్లు సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరుణాకర రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించు స్వామి

### - గోవులకు పూజలు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** దేవుడితో రాజకీయాలు చేస్తున్న టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం అలిపిరి పాదాల మండపం వద్దనున్న గోకులంలోని గోవులకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బాలసుబ్రమణ్యం నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గోపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరుణాకర రెడ్డికి పేరులో మాత్రమే కరుణ ఉందని, ఆ మనిషిలో కరుణ ఏ మాత్రం లేదని చెప్పారు. టీటీడీ , హిందుత్వం పై ప్రణాళిక బద్ధంగా దాడి చేసేందుకు అపద్ధపు ప్రచారాలతో గోశాల పరిరక్షణను తెరమీదకు తెచ్చిన మతోన్మాదులు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీటీడీ గోశాలలో గోవులు మృతి చెందాయనే అసత్యపు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుని ప్రార్థించినట్లు బాలసుబ్రమణ్యం చెప్పారు. భక్తుల మనోభావాలతో చెలగాటమాడవద్దని హితువు పలికారు. వాస్తవాలను దాచి అవాస్తవాలను ప్రచారం చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కరుణాకర్ రెడ్డికి కోడూరు బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, ఎం ఆర్ పల్లి రామచంద్రారెడ్డి, మధుబాబు రఫీ, ఖాజా లక్ష్మి ప్రమోద్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో "అశ్వమేధ" విద్యార్థుల హవా




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సర ఫలితాల్లో స్థానిక ఎంఆర్. పల్లి సర్కిల్ వద్దగల అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఎప్పటిలాగే హవా కొనసాగించినట్లు కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రాంత్,టియం.గోవర్ధన్ తెలిపారు.మొదటి సంవత్సరం బైపిసిలో టిసి.దీపిక 434 మార్కులు, డి.వర్ష, ఎస్. భార్గవి 433, ఇ. భవ్య శ్రీ, కె.ఢిల్లీ రాణి 432, బి.ధాన్యశ్రీ 431,జి.వైష్ణవి,జె.లిఖిత ఎం. పూజిత 430 మార్కులు వచ్చాయని, వీరితోపాటు 52 మంది విద్యార్థులకు 400 మార్కులకు పైగా రావడం జరిగింది అన్నారు.అలాగే ఎంపీసీ విభాగంలో ఎం.గ్రీష్మ 464 మార్కులు బి.గ్రేష్మ 463, ఏ.ఉష శ్రీ 463 డి.హాసిని 463,కె.భాను ప్రకాష్ 462, కె నాగ కౌషిక 460 మార్కులు, వీటితోపాటు 98 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో డి.వినిత 986 మార్కులు,జీవి.వైష్ణవి 983,బి.డోన 981,ఏ.సారిక 980 మార్కులతో పాటు 52 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు.అదేవిధంగా ఎంపీసీ విభాగం నందు వి.మోక్షిత 988 మార్కులు,డి.శ్రీ వైష్ణవి 986,పి.నిఖిల్ 985, వై.మోహిత్ రెడ్డి 984,జి.వెంకట్ రెడ్డి 984,వి.నిషిత రెడ్డి 983, కె.యువశ్రీ 980 మార్కులతో పాటు 62 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లతోపాటు ప్రిన్సిపాళ్ళు సుమతి, రామయ్య అలాగే అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో "గీతం" విజయకేతనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన ఇంటర్మీ డియట్ ఫలితాల్లో స్థానిక భవాని నగర్ లోని గీతం జూనియర్ కళా శాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. జూనియర్ ఎంపీసీలో టి.సాయి పూర్ణ 470 మార్కులకు గాను 466 మార్కులతో టాపర్‌గా నిలిచారు. అలాగే 463,462,461,461,460 మార్కులతో పాటు, 50 మంది విద్యార్థులు 450 మార్కులకు పైబడి మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ బైపీసీ విభాగంలో ఎం రమ్యశ్రీ 440 మార్కులకు గాను 429 మార్కులు తో టాపర్గా నిలిచారు. అలాగే 428,428,424,422 మరెన్నో మార్కులు సాధించారు. అలాగే సీనియర్ నందు ఆర్.చరిత 1000 మార్కులకు గాను 986 మార్కులతో టాపర్ గా నిలిచారు.సి.ఉదయ్ 980 మార్కులు, సీనియర్ బైపీసీలో ఇ. రాజశ్రీ 983 మార్కులు,ఏ.హిమశ్రీ 975 మార్కులు,సీనియర్ సిఈసి విభాగంలో ఎం.అక్షర సాయి శ్రీ 1000 మార్కులకు గాను 969 మార్కులు,మరో ఇద్దరు విద్యార్థులకు 964 959 మార్కులు వచ్చాయి. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు,కళాశాల ప్రిన్సిపాల్ బివి.గోపీనాథ్,అలాగే అధ్యాపకులు అభినందించారు.

## చలివేందం ఏర్పాటు

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** ప్రజల దాహార్తి తీర్చడానికి మంచి మనస్సుతో పిచ్చాటూరు మండలం పోలీస్ స్టేషన్ ఆవరణము నందు ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగ మినరల్ వాటర్ ప్రజలకు అందించారు. కార్యక్రమంలో స్టేషన్ రైటర్ ఎమ్. జీ. ఆర్ అసిస్టెంట్ రైటర్ రాకేష్, ఏ. ఎస్. ఐ.వెంకట రాజు, వేణు, హెచ్. సీ. చంద్రబాబు, లోకయ్య, కవి,ఉదయ్ నాయుడు, సుధాకర్ హెచ్. జీ. పాండియన్, స్థానిక పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో "శ్రీ చైతన్య" ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో టాప్ మార్కులతో ఎప్పటిలాగే శ్రీ చైతన్య విద్యా సంస్థలు అగ్రస్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించాయి.సీనియర్ ఎంపీసీ అలాగే బైపిసి ఫలితాలలో 1000 మార్కులకు గాను ఇ.గణేష్ రెడ్డి 990,జె.సర్విక 990, ఎన్.హారిక 990 మార్కులతో టాపర్ గా నిలిచారు.అనంతరం జి.ప్రశాంత్ రెడ్డి 989,కె.దివ్యశ్రీ 989, పి.స్పందన 989,ఎస్.నవీన్ 989 మార్కులతో పాటు 215 మంది విద్యార్థులు 980 కి పైగా మార్కులు, 950 కి పైగా 1,120 మంది,2,618 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాధించారు.అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు గాను సి.తన్మయి 466,ఎం.దివ్య శరణ్య 465,జి.జాహ్నవి 465, కె.హంసలేక 465,ఏ.రుషివేంద్ర 465, సి.యశ్వంత్ కుమార్ 465,బి.దివ్యశ్రీ 465, ఏ.నాగ రిషిక 465 మార్కులు తోపాటు,416 మంది విద్యార్థులు 450 కి పైగా మార్కులు,2,416 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. అదేవిధంగా బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను కె. అభిజ్ఞ రెడ్డి 434 మార్కులు,టి.హర్షిత 434, వై.జోషిత నాకు 434 వంటి ఉత్తమ మార్కులు,48 మంది విద్యార్థులు 420 పైగా మార్పులు, 381 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించడం జరిగింది. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను,వీరిని ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు సుష్మ,నాగేంద్ర, తిరుపతి బ్రాంచ్ ఏజీఎం బీవీ.ప్రసాద్,అలాగే డీన్ లు కేఎల్ జి.ప్రసాద్, రామ్మోహన్ రావు, శ్రీనివాసరాజు,భాస్కర్ మరియు ప్రిన్సిపాళ్ళు అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో టాపర్లుగా ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్, ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని న్యూ బాలాజీ కాలనీలోని ఎస్ డిహెచ్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ఉత్తమ ఫలితాలు సాధించారు. అందులో ద్వితీయ సంవత్సరముగాను ఎంపీసీ గ్రూప్ నందు ఎ. యువ శ్రీ 1000 మార్కులకు గాను 960 మార్కులు, బైపిసి గ్రూప్ నందు పి.హర్షిత 1000 మార్కులు గాను 950 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 35 మంధికి పైగా విద్యార్థులు 900 పై గ మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం నందు ఎంపీసీ గ్రూప్ నందు ప్రణతి 470 మార్కులు గాను 446 మార్కులు, సీఈసీ గ్రూప్ నందు హర్షిత 500 మార్కులు గాను 460 మార్కులు సాధించారు అలాగే 30 మంది పైగా విద్యార్థులు 400 పైగా మార్కులు లు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేయడమ్మది. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డివిఎస్. చక్రవర్తి రెడ్డి అభినందించారు.

## టిడిపి నాయకుని హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్ట్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురంలో శనివారం టిడిపి సానుభూతిపరులైన హరినాథ్ పై వైసిపి సానుభూతిపరులు దాడి చేసిన కేసు లో ఆదివారం వైసిపి కి చెందిన వేణుగోపాల్ భరత్ లను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం - ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**తిరుపతి జ్యువలరీ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జితేంద్ర**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో అసోసియేషన్ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే వారే కోటీశ్వరుడుగా ఉంటారని అలాంటి ఆరోగ్య సూత్రాలను ప్రతి ఒక్కరు పాటించి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని తిరుపతి జ్యువలరీ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జితేంద్ర తెలిపారు. ఆదివారం తిరుపతి పట్టణంలోని చక్రధారి దయాగ్నోస్టిక్స్ వారిచే మాస్టర్ హెల్త్ చెక్‌అప్. జ్యువెలరీ అసోసియేషన్ హాల్, మిద్దె పైన, బజారు వీధి, తిరుపతి నందు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో వయసు మీద పడే కొద్ది మన ఆరోగ్యం ఎన్నో మార్పులు వ్యాధులు వస్తుంటాయి. ముందుగా వాటిని గమనించుకొని ప్రతి ఆరు నెలలకు



ఒకసారి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసుకుంటే తద్వారా ముందు జాగ్రత్తగా మనలో ఏదైనా లోపం ఉంటే వాటికి ట్రీట్మెంట్ తీసుకుంటే సరిపోతుందన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి ఏటా తమ అసోసియేషన్ తరపున ఇలాంటి చెకప్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 37 రకాల పరీక్షలను కేవలం నామినేల్ ఫీజ్తో పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కెంపులో హరిప్రియ దంత వైద్యశాల ఆధ్వర్యంలో దంత పరీక్షలు చేయించి తగిన చూసినాలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపు తిరుపతి జ్యువలరీ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.వి. సత్య నారాయణ (బాబు) వారి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు జితేంద్ర (జిత్తు) ప్రధాన కార్యదర్శి పి నాగరాజు కోశాధికారి టి బాబు పిఆర్ఓ నామ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది.

# పేదింట్లో విరిసిన విద్యా కుసుమం

**967 మార్కులతో సీనియర్ బైపీసిలో ప్రతిభ కనపరిచిన దిలీప్‌రెడ్డి**
**నేటిదినపత్రిక సూర్య పేపర్ బాయ్‌గా పనిచేస్తూ విద్యలో రాణింపు**
**దిలీప్‌కు అధ్యాపకులు, పలువురి అభినందనలు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో విద్య ఎంత అవసరమో ప్రతి ఒక్కరికి తెలుసు. అయితే ఎంతోమంది ఆర్థిక ఇబ్బందులతో విద్యను సంగంలోనే నిలిపుదల చేస్తున్నారు. అయితే ఆ కష్టాలను అధికమిస్తూ పేద కుటుంబంలో విద్యా కుసుమం విరిసింది. నాయుడుపేట పట్టణానికి చెందిన దిలీప్ రెడ్డి శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో బైపీసీ విభాగంలో 967 మార్కులు సాధించి నాయుడుపేటలో టౌన్ ఫస్ట్‌గా నిలిచాడు. నాయుడు పేట పట్టణానికి చెందిన సుగుణ-మునిరెడ్డి దంపతులకు మస్తాన్ రెడ్డితో పాటు దిలీప్‌రెడ్డి రెండవ కుమారుడిగా ఉన్నాడు. పెద్ద కుమారుడు మస్తాన్‌రెడ్డి తిరుపతి పట్టణంలో న్యాయవాది కోర్సును చేస్తున్నాడు. దిలీప్‌కుమార్‌రెడ్డి పట్టణంలోని విక్రమ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యను అభ్యసి స్తున్నాడు. చిన్ననాటి నుంచి విద్యపై మక్కువ పెంచుకుని అన్న మస్తాన్‌రెడ్డి సహకారంతో విద్యను కొనసాగిస్తున్నాడు. చిన్నతనం నుంచి ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొని చదవాలనే ఆశతో ఎన్నో వడిదిడుకులను ఎదుర్కొని విద్యలో రాణిస్తూ వస్తున్నాడు.

పదవ తరగతిలో 499మార్కులు సాధించాడు. గత రెండేళ్ల క్రితం తల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మరణించారు. తండ్రి ఆరోగ్యం కూడా సరిగా లేకపోవడంతో కుటుంబ బాధ్యతలను అన్న మస్తాన్‌రెడ్డి తన భుజస్కంధాలపై వేసుకుని సోదరుడు మస్తాన్‌రెడ్డిని చదివిస్తున్నాడు. కష్టాలకు తలొగ్గకుండా అన్న సహకారంతో పాటు వేకువజామున నేటిదినపత్రిక సూర్య పేపర్ బాయ్‌గా పనిచేస్తూ దాని ద్వారా వచ్చిన నగదును తన చదువుకుని వినియోగించుకుంటూ వస్తున్నాడు మస్తాన్‌రెడ్డి. ఈ క్రమంలో శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో బైపీసీలో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి నాయుడుపేట టౌన్ ఫస్ట్‌గా నిలిచి అందరిచేత ప్రసంసలు అందుకుంటున్నాడు దిలీప్‌రెడ్డి. పట్టణంలోని విక్రమ్ కళాశాల ప్రాంగణంలో కళాశాల కరస్పాండెంట్ విజయబాబురెడ్డి, డైరెక్టర్ కామిరెడ్డి సుబ్బా రెడ్డిలతో పాటు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ అన్న మస్తాన్‌రెడ్డి సహకారంతో కష్టపడి చదివి డాక్టర్‌గా పలువురికి సేవ చేయడంతో పాటు తనలాంటి వారికి తోడ్పాటు అందించేలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు.

# తిరుమలకు చేరుకున్న డిప్యూటీ సీఎం సతీమణి అన్నాలెజ్నావా

**తిరుమల, మేజర్‌న్యూస్:** గాయత్రి సదనంలో టీటీడీ ఉద్యోగుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు. గాయత్రి నిలయం అతిథి గృహం వద్ద స్వాగతం పలికిన టీటీడీ అధికారులు. ఆదివారం





రాత్రి తిరుమలలోనే అన్నా లెజ్నావా బస చేశారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నావా. పద్మావతి విచారణ కార్యాలయం వద్ద కళ్యాణకట్టకు చేరు కొని, శ్రీవారికి తలనీలా లు సమర్పించారు.

# తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్

**ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్**




**చిత్తూరు మేజర్‌న్యూస్:** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఎన్టిఏ తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంఘమని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ఎన్.టీ.ఏ.సర్వసభ్య సమావేశం అధ్యక్షులు డాక్టర్.వి. జయప్రకాశ్ నాయుడు అధ్యక్షతన నగరం లోని పుత్తూరు రోడ్డు నందలి ఓ ప్రైవేట్ విద్యా సంస్థలో ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనిపై విధంగా వ్యాఖ్యానించారు. నోబుల్ టీచర్స్ అసోసియే షన్‌కి అధికారిక గుర్తింపు త్వరలో రావడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, పెండింగ్ బకాయిలు, ప్రమోషన్లు, బదిలీలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రస్తుతం ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు మరియు శ్రద్ధను కొనియాడుతూ, వారిని జీవిత రూపకర్తలుగా అభివర్ణించారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కు జిల్లా కేంద్రంలో ప్రధాన కార్యాలయానికి భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యేకు ఏంటీఏస్ ఉపాధ్యాయుల వినతి...** మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని ఎన్టీఏ ఉపాధ్యక్షులు ఏ.ఆర్.కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందించారు. 62 సంవత్సరాలు సర్వీసు, 12 నెలలు జీతాలు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ చర్చలు ద్వారా అత్యవసర విషయంగా భావించి తమకు మేలుచేయాలన్నారు. ఎంటిఏస్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన మద్దతు అందిస్తానని గురజాల హామీ ఇచ్చారు.

పూతలపట్టు ఎమ్మెల్యే డా.కలికిరి మురళీ మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను మరువలేని సేవలు అని ప్రశంసించారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిగణలోకి తీసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సిఆర్.రాజన్ మాట్లాడుతూ ఎన్టిఏ సంఘానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సేవలు దేశ భవిష్యత్‌కు పునాది అని పేర్కొన్నారు. ఎన్టిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, ఎన్టిఏ చేసిన కృషిని భేషజంగా అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వాన్ని ప్రభావితం చేయడానికి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసు రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం గతంలో సంఘం చేసిన కృషిని వివరించారు. ప్రమోషన్లు, బదిలీలలో పారదర్శకత కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారావు మాట్లాడుతూ పీ.ఆర్.సీ.అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటం చేపట్టిన విషయాలను వివరించారు. ఉపాధ్యాయుల అభివృద్ధి కోసం కొనసాగుతున్న కృషిని వివరించారు. చిత్తూరు జిల్లా ఎన్టిఏ అధ్యక్షులు డా.వి.జయప్రకాశ్ నాయుడు మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్‌ల అభివృద్ధి ద్వారా ఉపాధ్యాయుల ప్రమోషన్లు సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందనం రామయ్య, రాష్ట్ర కార్యదర్శి తరిగొండ సురేష్ కుమార్, నగర అధ్యక్షులూలు దేవకి, బాబురెడ్డి, గణేష్‌లతో పాటు ఏంటిఏస్ ఉపాధ్యాయులు రెడ్డిశంకర్, మునీశ్వర్, గోవింద రాజులు, తేజోవతి, లక్ష్మీ, రమేష్, నాగరాజు, వేంకటముని, సాంబయ్య, సదాశివ వదయార్ తదితర ఉపాధ్యాయ బృందం పెద్ద ఎత్తున హాజరయ్యింది.

జనం కోసమే నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|



## బేతేల్ షారోన్ చర్చ్‌లో మట్టల ఆదివారం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం బాల గుంట వద్ద వెలసిన బేతేలు షారోన్ చర్చ్‌లో మట్టల ఆదివారం పండుగ చర్చిలో నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు, విశ్వాసకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆశీర్వాదం, బాబు శ్రీధర్ విశ్వశులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ వివేకానంద విద్యార్థుల విజయ కేతనం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ బోర్డు శనివారం విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగంలో ఉత్తమ ఫలితాలు సాధించి చిత్తూరు టౌన్ టాపర్‌గా విజయకేతనం ఎగురవేశారని కళాశాల కరెస్పాండెంట్ మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడులు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో సాయి లహరి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, బైష్ణవ్ 466, భిన సాయి శ్రీ 465, బిందు సాయి 465, మౌనిక 465, లోక ప్రియా 465, బాలాజీ 465, నేతాజీ 464, భీష్వంత్ 464, చరణ్ రెడ్డి 464, మేఘన 463, జగదీష్ 463, జస్వంత్ 463, హిమాని 462, ఢిల్లీ బాబు రెడ్డి 462, వీణ 461, అభినవ్ రాజ్ 461, రోహన్ 461, హారిక 460, శిరీష రెడ్డి 460, బోనిష్ సాయి రెడ్డి 460, గాయత్రి 460, తిరుమలేష్ 459, జనని 459, లోహిత్ 458, రక్షని 458, మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో గౌతమి 431, జాస్మిన్ 417, షరోన్ 416, శైలజ 413, సీఈసీ విభాగంలో చందు 465, ఢిల్లీ రాణి 465, రైహాన 443 మార్కులు సాధించగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 400 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 172 మంది ఉన్నారని, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి నందు కావ్య 990, భావన 987, చక్రదీప్ రెడ్డి 986, దిశ హరిణి 985, హిమీష్ వర్ 984, లక్ష్యయ 984, బాలు 984, మోహిత్ 983, రాకేష్ 981, రిష్మిత 981, ఉదయశ్రీ 980, నికిత 980, మార్పులు సాధించగా, బైపీసీ నందు గాయత్రి 980, నిర్మల్ కుమార్ 973, శైలు 967, సాయి కిషోర్ 952, రూఫిన 967 మార్కులు సాధించగా సీఈసీ విభాగం నందు జాహ్నవి 960, బోమిత 943, యమునా 942 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరంలో 73 మంది విద్యార్థులు 900 కన్న ఎక్కువ మార్పులు సాధించారని ఉత్తమ ఫలితాలు సాధించడానికి నిరతరం కృషి చేసిన అధ్యాపకులకు, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల యాజ మాన్యం మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడు ప్రిన్సిపాల్ రవీంద్రరారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.